

సోమశిలలో నీటి నిల్వ
చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో బుధవారానికి 50.397టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 191 క్యూసెక్కుల వరద ప్రవాహం చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.62,930
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,651
3 శాతం జీఎస్టీతో	రూ.5,820
నవర (8 గ్రా)	రూ.46,560

వాతావరణం
గరిష్టం/కనిష్టం
34.3 /27.2

మంగళవారం గాలిలో 71 శాతం తేమ ఉంది. గురువారం ఆకాశం మేఘావృతమై జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది.

న్యూస్‌రీల్

డీపీఓ బాధ్యతల స్వీకరణ



సుస్మితారెడ్డి

నెల్లూరుపాగతోట): జిల్లా పంచాయతీ అధికారిగా (ఎఫ్ఏసీ) సుస్మితారెడ్డి బుధవారం నెల్లూరులోని ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కొంతకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. కాగా గతంలో వివిధ మండలాల్లో ఎంపీడీఓగా పనిచేసిన సుస్మితారెడ్డికి డీపీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ హరినారాయణన్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె విధుల్లో చేరారు.

96.66 శాతం పెన్షన్ల పంపిణీ



లబ్ధిదారు ఆదెమ్మకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ మౌనిక

నెల్లూరు(పొగతోట): జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 3,06,799 మందికి గానూ బుధవారం నాటికి 2,96,537 మందికి నగదు అందజేశారు. దీంతో 96.66 శాతంగా నమోదైంది. ఈనెల 5వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ ప్రక్రియ జరుగుతుంది.

ముగిసిన ఐదు రౌండ్ల పొగాకు వేలం
ఆత్మకూరురూరల్(మర్రిపాడు): డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో 5 రౌండ్ల పొగాకు వేలం ముగిసింది. ఇప్పటికే రైతుల నుంచి రూ.75.78 కోట్ల విలువైన పొగాకును కొనుగోలు చేశారని వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 38 లక్షల కిలోలకు పైగా కొనుగోలు చేయగా, కిలో పొగాకుకు సగటు ధర రూ.196.05 లభించిందన్నారు. మొత్తంగా 31,396 బేళ్ల రైతులు తీసుకురాగా, 29,417 బేళ్ల కొనుగోలు చేశారన్నారు.

బీటెక్ విద్యార్థి అనుమానాస్పద మృతి



ప్రణీత్ (ఫైల్)

మనుబోలు: మండలంలోని వీరంపల్లి గ్రామానికి చెందిన కూకర్ల ప్రణీత్ (21) అనే బీటెక్ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు, పోలీసుల కథనం మేరకు.. వీరంపల్లికి చెందిన ప్రసాద్, ప్రభావతి దంపతులకు కొడుకు ప్రణీత్, ఓ కుమార్తె ఉన్నారు. ప్రసాద్ వ్యవసాయం చేస్తుంటాడు. ప్రణీత్ గూడూరు సమీపంలోని ఆదిశంకర కళాశాలలో సీఎస్ఈ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతని చెల్లెలు కూడా అదే కళాశాలలో విద్యనభ్యసిస్తోంది. రోజు ఇద్దరూ కలిసి మోటార్‌బైక్‌పై కళాశాలకు వెళ్లేవారు. మంగళవారం సోదరిని కళాశాలలో దించి వెళ్లిపోయిన ప్రణీత్ సాయంత్రమైనా రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో బుధవారం గూడూరు సమీపంలోని తాళ్లమ్మ గుడి వద్ద రైల్వే ట్రాక్‌పై బంధువులు వెతుకుతుండగా అక్కడికి దగ్గరలోని నీటిగుంతలో యువకుడి మృతదేహం తేలుతోందని జాలర్లు చెప్పారు. అక్కడికి వెళ్లి చూసి ప్రణీత్‌గా గుర్తించారు. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహానికి గూడూరు ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నానో డీఏపీ వచ్చేస్తోంది



వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. కాలానికి అనుగుణంగా సాగులో కొత్త విధానాలు తెరపైకి తెస్తున్నారు. అన్నదాతలు వాటికి అనుగుణంగా మారి లాభపడేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. తాజాగా నానో డీఏపీ (డై అమ్మోనియం ఫాస్పేట్) రైతులకు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

- త్వరలో అందుబాటులోకి..
- ఎకరాకు 1 లేదా 2 బస్తాల డీఏపీ వినియోగం
- అదే నానో డీఏపీ అయితే అర లీటర్ చాలు

నెల్లూరు(సెంట్రల్): జిల్లాలో రబీ సీజన్లో సుమారు 5 లక్షలు, ఖరీఫ్‌లో 2 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుంటారు. అందుకు ఆయా సీజన్లలో పంట పరిస్థితిని బట్టి మొత్తంగా ఏడాదిలో 50 వేల మెట్రిక్ టన్నుల వరకు డీఏపీ ఎరువులు వినియోగిస్తుంటారు. కాగా ఈ డీఏపీ బస్తాల రూపంలో రైతులకు అందుబాటులో దొరుకుతోంది. బస్తా ధర రూ.1,350గా ఉంది. గుళికల రూపంలో ఉండే సంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఇఫ్కో రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్‌తో కలిసి నానో టెక్నాలజీ ద్వారా ద్రవ రూపంలో సూక్ష్మ ఎరువులను మార్కెట్లో తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. లీటర్ నానో డీఏపీ ధర రూ.600 అని అధికారులు చెబుతున్నారు.

తక్కువ ధరకు..



నానో డీఏపీ త్వరలోనే రైతులకు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశాం. ఇది బాటిల్ రూపంలో ఉంటుంది. రైతులకు తక్కువ ధరకు లభిస్తుంది. పంటలకు వినియోగించేందుకు ఎంతో వీలుగా ఉంటుంది.
– వీఆర్ లక్ష్మీనారాయణ, ఇఫ్కో జిల్లా మేనేజర్

ఒక ఎకరాకు..

సాధారణంగా డీఏపీ 50 కేజీల బస్తా ఒక ఎకరాకు సరిపోతుంది. పరిస్థితిని బట్టి ఎకరాకు రెండు బస్తాలు కూడా వాడే అవకాశాలున్నాయి. నానో డీఏపీ అర లీటర్ బాటిల్‌ను ఒక ఎకరాకు వాడుకోవచ్చు. ధర కూడా చాలా తక్కువ కావడం విశేషం. అందువల్ల రైతులకు సాగు ఖర్చు కొంతమేర తగ్గుతుంది. ఇంకా పర్యావరణానికి హాని కలిగించకుండా పంటకు అవసరమైన పోషకాలను అందిస్తుంది.

ఈ నెలాఖరుకు..

సూక్ష్మ ఎరువుల వినియోగంపై రైతుల్లో ఆసక్తి ఉంది. ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోంది. జిల్లాకు సంబంధించి ఎంత అవసరమో ఇప్పటికే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పంపించారు. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదట్లో రైతులకు అందుబాటులోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు.

సీఎం వైఎస్ జగన్ పర్యటనకు ఏర్పాట్లు



సీఎం పర్యటనపై చర్చిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

- కలెక్టర్ హరినారాయణన్

కావలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12వ తేదీన కావలికి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. కావలిలో బుధవారం కలెక్టర్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్, బహిరంగ సభ కోసం పలు ప్రదేశాలను చూశారు. పట్టణంలోని బీచ్ రోడ్డులో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హెలికాప్టర్ దిగడానికి, బహిరంగ సభ కోసం ఉదయగిరి రోడ్డులోని క్రీడల శాఖకు చెందిన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అలాగే ఉదయగిరి రోడ్డులో ఉన్న అటవీ శాఖకు చెందిన ఖాళీ స్థలం, జవహర్ భారతి కళాశాల క్రీడా మైదానం, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ఆర్టీసీలకు చెందిన స్థలాలను చూశారు. బహిరంగ సభ, హెలికాప్టర్ ల్యాండింగ్, వాహనాల పార్కింగ్ తదితర వాటికి సంబంధించిన ప్రదేశాలను నిర్ధారించడానికి పోలీసులు, విద్యుత్ శాఖ, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. వారి వెంట కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్, డీఎస్పీ ఎం.వెంకటరమణ, తహసీల్దార్ కె.మాధవరెడ్డి, మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్ యు.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులున్నారు.

హైస్కూల్ ప్లస్ టీచర్ల కొనసాగింపు
నెల్లూరు(టౌన్): హైస్కూల్ ప్లస్‌లో డెప్యుటేషన్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులను కొనసాగిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అవి బుధవారం విద్యాశాఖ కార్యాలయానికి అందాయి. జిల్లాలో మొత్తం 23 హైస్కూల్ ప్లస్‌లను ఏర్పాటు చేశారు. అయితే 2022–23 విద్యా సంవత్సరంలో ఏడు హైస్కూల్ ప్లస్‌ల్లోనే ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ తదితర గ్రూపుల్లో విద్యార్థులు చేరారు. ఉన్నత పాఠశాలల్లో పీజీ అర్హత ఉన్న స్కూల్ అసిస్టెంట్లను ఆయా స్కూళ్లకు డెప్యుటేషన్‌పై పంపారు. ఇంటర్ ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో హైస్కూల్ ప్లస్‌లో డెప్యుటేషన్‌పై నియమించిన ఉపాధ్యాయులను కొనసాగిస్తూ డీఈఓ గంగాభవాని ఉత్తర్వులిచ్చారు. మొత్తం 30 మందికి పైగా టీచర్లు పనిచేస్తున్నట్లు తెలిసింది.

త్వరలో చంద్రబాబు అవినీతి బట్టబయలు



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: ఇంతకాలం కోర్టు స్టేలపై కాలం వెళ్లదీస్తూ తన అవినీతి సామ్రాజ్యాన్ని నడుపుతున్న చంద్రబాబునాయుడు పాపాల పుట్ట బద్ధలయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కనుపర్తి, నరసింహకండ్రిక గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి కనుపర్తి ఎస్సీ కాలనీలో విలేకరులతో మాట్లాడారు. ఇంతకాలం కోర్టు స్టేలతో తన అవినీతిని కప్పిపుచ్చుకుంటున్న చంద్రబాబు ఆటలు సాగవన్నారు. తన బినామీలతో అమరావతిలో ఎస్సీ, ఎస్టీ అసైన్మెంట్ భూములను చంద్రబాబు కాజేసినట్లు తెలిపారు. పేదల భూములను కొట్టేసిన బాబు పారదర్శకంగా విచారణకు సిద్ధపడకుండా కోర్టు స్టే తెచ్చుకున్నట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు. విచారణ నుంచి తప్పించుకునేందుకు దుర్మార్గమైన ఆలోచన చేసి స్టేలకు వెళ్లినట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆయనపై సమగ్ర విచారణ జరుగుతుందని ఒక్కొక్కటిగా అవినీతి, అక్రమాలు బయటపడతాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అక్రమాలు వెలుగు చూసే రోజులు దగ్గరలోనే ఉన్నట్లు చెప్పారు. విచారణ నుంచి చంద్రబాబు తప్పించుకోలేడని, ప్రజలకు సమాధానం చెప్పే రోజు వస్తుందన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని మంత్రి కాకాణి పేర్కొన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా పథకాలు అందకుంటే వెంటనే స్పందించి సచివాలయం ద్వారా సరిచేయిస్తున్నట్లు చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తాము ధైర్యంగా వెళ్తున్నామన్నారు. మంత్రి వెంట వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మెంతెం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ అట్లా వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, పామూరు లచ్చారెడ్డి తదితరులున్నారు.

వేగంగా స్పందన అర్జీల పరిష్కారం
నెల్లూరు(దర్గామిట్ట): 'స్పందనలో వస్తున్న అర్జీలు నిర్ణీత గడువులోగా వేగంగా పరిష్కరించాలి. అర్జీలు పునరావృతమైతే సహించేలేదు.' అని కలెక్టర్ ఎం.హరినారాయణన్ హెచ్చరించారు. స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై జిల్లా, మండలస్థాయి అధికారులతో బుధవారం ఆర్అండ్‌బీ అతిథిగృహం నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. కొంతమంది కింది స్థాయి అధికారులు పరిష్కారమైనట్లు చెబుతున్నారని, అలాంటివి సహించేది లేదన్నారు. గత వారం కంటే ఈ వారం రీ ఓపెన్ కేసులు పెరిగాయని, జిల్లా అధికారులందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్ శాఖలకు సంబంధించి అర్జీలు వస్తున్నందున ఆ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జేసీ రోణంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

శోభాయమానం పెనుశిల క్షేత్రోత్సవం

- హంస వాహనంపై నరసింహ స్వామి
- హనుమపై విహరించిన శ్రీవారు

రాపూరు: పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం సరస్వతీదేవి అలంకరణలో స్వామి హంసవాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ముందుగా నారసింహుని అలంకార మండపంలో వేంచేపు చేశారు. సుగంధ సుమాలతో విశేషంగా తీర్చిదిద్ది హంసవాహనంపై కొలువుదీర్చారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి పారువేట మండపం వరకు క్షేత్రోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్నపన తిరుమంజనం జరిపించారు. దేవదేవేరుల ఉత్సవ విగ్రహాలను పాలు, పెరుగు, తేనె, వివిధ రకాల పళ్ల రసాలు, చందనం, పసుపు, కొబ్బరినీటితో అభిషేకించారు. అనంతరం యాగశాలలో లక్ష్మీనారసింహ హోమం నిర్వహించారు. రాత్రి శ్రీరామచంద్రుని అలంకారంలో ముస్తాబైన నృసింహస్వామి బంగారు హనుమ వాహనాన్ని అధిష్టించారు. మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. గురువారం ఉదయం పూలంగిసేవ, సింహ వాహనసేవ, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం, సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ, రాత్రి గరుడసేవ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తిరుపాల్‌రెడ్డి, ఈఓ జనార్దనరెడ్డి తెలిపారు.



హనుమంత వాహనసేవలో నరసింహుడు

ముగిసిన మహా కుంభాభిషేక వేడుకలు
బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో గత నెల 27వ తేదీన ప్రారంభమైన మహా కుంభాభిషేక వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఆలయంలో వేకువజామున నాలుగు గంటల నుంచి వివిధ పూజలు చేశారు. అనంతరం సప్త నదుల నుంచి సేకరించిన పవిత్ర జలాలను కలశాల్లో ఉంచి ప్రత్యేక పూజలను జరిపారు. అర్చకులు, ఉభయ కర్తలు వాటిని తలపై పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఉదయం 6.05 నుంచి 6.30 గంటల మధ్య ఆలయ గర్భగుడి, గోపురంపై ఉన్న కలశాల వద్దకు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, ఉభయకర్తలు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కొలన్ రాజారెడ్డి, పూజితారెడ్డి చేరుకున్నారు. కలశాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుంభాభిషేకం అనంతరం పవిత్ర జలాలను ఆలయంలో ఉన్న గణపతి స్వామి, సుబ్రహ్మణ్యం స్వామి, మల్లికార్జున స్వామి, కామాక్షితాయి అమ్మవార్లతోపాటు శివలింగానికి అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న విజయేంద్ర సరస్వతి స్వామి



పూజల్లో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు తదితరులు

ఐఐటీటీఎంలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్

నెల్లూరు(మినీబైపాస్): ఐఐటీటీఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్)లో 2023–24 విద్యా సంవత్సరానికి ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్), బీబీఏ (టూరిజం అండ్ ట్రావెల్) కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ డాక్టర్ మోనికా ప్రకాష్ తెలిపారు. నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐఐటీటీఎంలో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉందన్నారు. పూర్తి వివరాలకు 99664 62786, 94907 87854, 98662 74850 నంబర్లను సంప్రదించాలన్నారు.

మార్కెట్లోకి ఉలవపాడు మామిడి

- ఎగుమతులు ప్రారంభం
- దుకాణాల ద్వారా అమ్మకాలు
- కవర్లు కట్టిన కాయలకు డిమాండ్

ఉలవపాడు మామిడి పండ్లు మార్కెట్‌లోకి వచ్చేశాయి. ఇటీవల బయట ప్రాంతాల నుంచి పండ్లు తీసుకొచ్చి ఉలవపాడులో అమ్మకాలు సాగించారు. ఇప్పుడు ఉలవపాడు ప్రాంత కాయలు పక్వానికి రావడంతో వ్యాపారం ప్రారంభమైంది.



మామిడి పండ్లను ప్యాకింగ్ చేస్తున్న కూలీలు

ఉలవపాడు: ఫలరాజుగా పేరొందిన ఉలవపాడు మామిడికి అంతర్జాతీయ గుర్తింపు ఉంది. ఇక్కడి నుంచి విదేశాలకు కూడా ఎగుమతులు జరుగుతుంటాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఎగుమతులు ప్రారంభమయ్యాయి. ఉలవపాడు ప్రాంతంలో సుమారు 10 వేల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. మే నెల ప్రారంభమైందంటే ఇక్కడి తోటల్లోని పండ్లు మామిడి ప్రియులకు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం జాతీయ రహదారి వద్ద ఉన్న దుకాణాల ద్వారా, లారీలు, ట్రక్కుల్లో వివిధ ప్రాంతాలకు ఎగుమతులు ప్రారంభమయ్యాయి. వ్యాపారులు సైతం ఉలవపాడుకు వచ్చి మామిడి పండ్లు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.

అన్ని రకాలు అందుబాటులోకి..

ప్రస్తుతం ఉలవపాడులో పండించే అన్ని రకాల కాయలు మామిడి ప్రియులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా బంగినపల్లి, పెద్దరసాలు, చిన్నరసాలు, సువర్ణరేఖ, బెంగళూరు, కొబ్బరి మామిడి, నీలం రకాలు లభిస్తున్నాయి. ప్రస్తుతం తోటల్లో అన్ని రకాలు కోతలు కోస్తున్నారు. బంగినపల్లిని ఎగుమతులకు, బెంగళూరు రకం జ్యూస్ ఫ్యాక్టరీలకు ఎగుమతి చేస్తున్నారు.

తగ్గిన రేట్లు

నాలుగు రోజులుగా మామిడి ఎగుమతుల రేట్లు తగ్గాయి. ప్రస్తుతం బంగినపల్లి టన్ను రూ.40 వేలు, బెంగళూరు రకం టన్ను రూ.15 వేలుగా ఎగుమతులు జరుగుతున్నాయి. స్థానిక మార్కెట్, జాతీయ రహదారిపై దుకాణాల్లో మాత్రం బంగినపల్లి కేజీ రూ.65 నుంచి రూ.100 వరకు నాణ్యతను బట్టి అమ్ముతున్నారు. కొబ్బరి మామిడి ఒక్కో పండు రూ.70 నుంచి రూ.100 వరకు ధర పలుకుతోంది. రసాలు కేజీ రూ.60 నుంచి రూ.90 వరకు నాణ్యతను బట్టి విక్రయిస్తున్నారు.

వాటికి డిమాండ్

పండుఈగ సోకకుండా కవర్లు చుట్టిన పండ్లకు డిమాండ్ ఉంది. మచ్చలు లేకపోవడంతో వాటికి గిరాకీ పెరిగింది. ప్రధానంగా హైవేపై దుకాణ యజమానులు వీటి అమ్మకాలకు మక్కువ చూపుతున్నారు. నాణ్యతగా ఉండడంతో కేజీ రూ.100 పైనే అమ్ముతున్నారు. మొత్తంగా ఈ సీజన్‌లో సుమారు రూ.95 కోట్ల పైన వ్యాపారం జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం ఇలా..

ఇటీవల అనంతపురం, హైదరాబాద్ నుంచి పండ్లను తీసుకొచ్చి అమ్మకాలు చేసిన పరిస్థితుల్లో మామిడి ప్రియులు ఆందోళనలో పడిపోయారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఎక్కడి పండ్లు అమ్ముతున్నారో అనే అయోమయంలో పడిపోయారు. వారంరోజులుగా ఉలవపాడు కాయలు పక్వానికి వచ్చాయి. వాటిని ఇక్కడి దుకాణాల్లో అమ్ముతున్నారు. మామిడి కొనుగోలుదారులు ఇప్పటి నుంచి రెండు నెలల వరకు ఉలవపాడు పండ్లు కొనుగోలు చేయొచ్చు.



కాయకు చుట్టిన కవర్‌ను తీస్తున్న రైతు



హైవేపై మామిడి పండ్లు విక్రయించే దుకాణాలు

మీ సొంత ఇంటి కలకు మా వంతు సహకారం

సొంతింటి కల సాకారానికి గేట్ వే

- అందరికీ అందుబాటులో వెంచర్లు
- నూతన ఇంటి నిర్మాణానికి సహకారం

నెల్లూరు (అర్బన్): ప్రశాంత వాతావరణానికి నెల్లూరు పెట్టింది పేరు. నగరానికి చుట్టుపక్కల ఉన్న కోవూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, జొన్నవాడ ప్రాంతాలు పాడిపంటలతో కళకళలాడుతాయి. నెల్లూరు తూర్పు ప్రాంతాలు మరో కోనసీమను తలపిస్తాయి. నగరానికి దగ్గరగా ఉన్న కృష్ణపట్నం పోర్టుతో పాటు దానికి అనుబంధంగా ఏపీ జెన్‌కో, పలు ఆయిల్, విద్యుత్ పరిశ్రమలు మెండుగా ఉన్నాయి. ఇందులో ప్రత్యక్షంగా వేలాది మంది, పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. నగరానికి దక్షిణం వైపున వెంకటాచలం, మనుబోలు ప్రాంతాల్లో సైతం అనేక పరిశ్రమలు వచ్చాయి. ఓబులాపురం నుంచి కృష్ణపట్నం రైల్వేలైన్ వెంకటాచలం సమీపంలోనే వెళ్తోంది. అలాగే ఉత్తమ విద్యను అందించే నారాయణ, శ్రీచైతన్య, రత్నం, కృష్ణచైతన్య విద్యా సంస్థలతో పాటు ఇంజినీరింగ్ విద్యను అందించే అనేక కళాశాలలు నెల్లూరు నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో ఉన్నాయి. దీంతో విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం గ్రామాలు, ఇతర జిల్లాల నుంచి సైతం నెల్లూరుకు వలస వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెద్ద ఎత్తున పెరుగుతోంది. దీనివల్ల ప్రస్తుతం నెల్లూరు నగర జనాభా 10 లక్షలకు పైగా చేరింది. దీనిని బట్టి చూస్తే నెల్లూరుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నివాసం ఉండేందుకు ప్రజలు ఎక్కువగా ఆసక్తి కనపరుస్తున్నట్లు అర్థమవుతోంది.



ఊపందుకున్న రియల్ బూమ్

నెల్లూరులో అన్నిరకాల అనుకూలతల వల్ల రియల్ బూమ్ పెరిగింది. రోజురోజుకు భూములకు గిరాకీ పెరిగింది. కొందరు ఆవాసాల కోసం పెట్టుబడి పెట్టగా మరికొందరు సురక్షిత ఆదాయంగా భావించి వెంచర్లలో ప్లాట్లు కొంటున్నారు. వెంచర్లు వేసే వారు కూడా రోడ్లు, విద్యుత్ ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించి కొనుగోలుదారులకు అప్పగిస్తున్నారు. మరికొందరు గేటెడ్ వాల్ నిర్మించి పార్కులు, రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలతో కొనుగోలుదారులకు ప్లాట్లు విక్రయిస్తున్నారు. అన్ని రకాల సౌకర్యాలు ఒకేచోట లభిస్తుండటంతో వీటికి డిమాండ్ పెరిగింది.

అందుబాటు ధరల్లో ప్లాట్లు

ప్రజల సొంతింటి అవసరాలను గుర్తించి వారి కలలను గత 18 ఏళ్లుగా సాకారం చేస్తున్నాం. వంద శాతం డీటీసీపీ, నుడా అప్రూవ్ లేఅవుట్‌లను ఏర్పాటు చేసి అందరికీ అందుబాటు ధరల్లో ప్లాట్లు అందిస్తున్న ఘనత తమకే దక్కుతుంది. తమ లేఅవుట్‌లలో ప్లాట్లను కొన్నవారికి పది రెట్ల లాభాలు వచ్చాయి. ఇళ్ల స్థలాలు, ఇల్లు కావాల్సిన వారు సంప్రదించాలి.

– సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎండీ, సీవీ అసోసియేట్స్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్

అందరికీ అందుబాటులో 'వర్ఛ్యస'

విల్లాస్, విల్లా ప్లాట్లు అందరికీ అందుబాటు ధరల్లో లభించేలా నెల్లూరులో ప్రతిష్టాత్మకంగా వెంచర్స్ ఏర్పా టు చేశాం. నుడా అప్రూవ్‌తో కాకుపల్లి బిట్–2 వద్ద వర్ధన్ వెరాసిటీ గేటెడ్ వెంచర్‌ను, ధనలక్ష్మిపురం వద్ద బ్లాసమ్ గేటెడ్ లేఅవుట్‌ను, బుచ్చిరెడ్డిపాళేనికి సమీపంలో హైవే వద్ద భవిష్యనిధి గేటెడ్ వెంచర్‌ను ఏర్పాటు చేశాం. తమ సంస్థ హైదరాబా ద్, బెంగళూరులో ఎంతో పేరు తెచ్చుకుంది.

– వాయుగండ్ల వెంకటేశ్వర్లు, ఎండీ, వర్ఛ్యస

కోరుకున్న డిజైన్లతో నిర్మాణాలు

గోకుల్ ఇన్‌ఫ్రా వారి ఆధ్వర్యంలో అయోధ్యబ్లాక్, శ్రీకనక దుర్గా రెసిడెన్సీ, రత్నం రెసిడెన్సీ అపార్టుమెంట్ల నిర్మాణం చేపడుతున్నాం. వీటిని నిర్మించి లగ్జరీ 3 బెడ్‌రూం, 2 బెడ్‌రూం, మల్టీ యుటిలిటీ రూమ్స్‌తో పాటు ఇండోర్ జిమ్స్ ఏర్పాటు చేశాం. పప్పుల వీధి, మూడో మైలు, నెల్లూరు సిటీలోకి అందుబాటులో ప్లాట్లు ఉన్నాయి. కోరుకున్న డిజైన్‌లలో ప్రజలకు భవనాలు నిర్మిస్తున్నాం. సివిల్ అండ్ స్ట్రక్చరల్ ఇంటీరియర్ డిజైన్స్‌ను అందిస్తున్నాం.

– ముక్కాల తిలక్, గోకుల్ ఇన్‌ఫ్రా అధినేత

'సింహపురి హార్డ్‌వేర్' ద్వారా నాణ్యమైన ఐరన్, పెయింట్స్

భవన నిర్మాణదారునికి నాణ్యమైన ఐరన్, స్టాండర్డ్ కంపెనీ పెయింట్స్‌ను అందిస్తున్న ఏకైక సంస్థ మాదేనని సింహపురి హార్డ్‌వేర్ ఐరన్ అండ్ పెయింట్స్ కో నిర్వాహకులు తెలిపారు. ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన పెయింట్స్, ఐరన్‌ను నెల్లూరు నగరంలో హోల్‌సేల్ ధరలకే అందిస్తున్నామన్నారు.

'శ్రీగౌరిప్రీతి డెవలపర్స్' ద్వారా విల్లాలు, విల్లా ప్లాట్లు

శ్రీగౌరీప్రీతి డెవలపర్స్ అండ్ బిల్డర్స్ ద్వారా వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో విల్లాలు, విల్లా ప్లాట్లు అందుబాటులోకి తెచ్చాం. ఇప్పటికే టీపీగూడూరు మండలంలోని సౌత్ ఆములూరు వద్ద శ్రీ ఆములూరమ్మ ఎస్టేట్‌ను, వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ సమీపంలో జ్యూవెల్ సిటీని నుడా అప్రూవ్‌తో నిర్మించాం. త్వరలోనే దామరమడుగు వద్ద గేటెడ్ వాల్ వెంచర్‌ను ఏర్పాటు చేయనున్నాం.

– బి.రజని చౌదరి, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్

అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం

తమ వెంచర్లలో ప్రజలకు అందుబాటు ధరల్లో అన్ని సదుపాయాలతో ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం. ఇందుకూరుపేట, కొత్తూరు, ఆమంచర్ల, వరిగొండ, కాకుటూరు, నాలుగో మైలు, నరుకూరులో డీటీసీపీ, నుడా అప్రూవ్ వెంచర్లు ఉన్నాయి. విల్లాస్, ఫామ్ ల్యాండ్స్ అందుబాటులోకి తెస్తున్నాం. బ్యాంకు రుణ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం.

– జి.మురళీకృష్ణ, జీఎంఆర్ అధినేత

నమ్మకానికి మారుపేరు

18 ఏళ్ల నమ్మకానికి మారుపేరుగా తమ సంస్థ పనిచేస్తోంది. అందుబాటు ధరల్లో అన్ని వసతులు కల్పిస్తూ వెంచర్లలో ఇల్లు నిర్మించి ఇస్తున్నాం. ముత్తుకూరు రోడ్డు, గొలగమూడి రోడ్డు, నరుకూరు రోడ్లలో తమ వెంచర్లు అందుబాటులో ఉన్నాయి. తక్కువ పెట్టుబడితోనే ఇళ్లు నిర్మించేందుకు బ్యాంకు రుణ సౌకర్యం కల్పిస్తున్నాం.

– జి.సత్యనారాయణ, సత్యంజీ అధినేత

సాంకేతికతతో సౌకర్యాలు

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్‌బీ హోం జోన్ ఇంటీరియర్ డిజైనింగ్ అండ్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీ ద్వారా వినియోగదారులకు సౌకర్యాలు కల్పిస్తున్నాం. మాడ్యులర్ కిచెన్, వార్డ్‌రోప్స్, త్రీడీ డిజైనింగ్, త్రీడీ వాల్‌పేపర్ మా ప్రత్యేకత. ఆర్కిటెక్చర్ ప్లానింగ్, రెసిడెన్షియల్ ఇంటీరియర్ సీలింగ్‌ను వినియోగదారులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం. సాంకేతిక పరిజ్ఞానంతో సౌకర్యాలు కల్పిస్తున్నాం.

– సుబ్బన్న ఆచారి, ఎండీ ఎస్‌బీ హోమ్ జోన్

మీ శ్రేయస్సు కోరే మీ 'శ్రేయ'

నుడా అప్రూవ్‌తో ప్రతిష్టాత్మకంగా వెంచర్స్ ఏర్పాటు చేశాం. కనుపర్తిపాడు, కాకుపల్లి, పొదలకూరు, పెద్ద చెరుకూరు, అంబాపురం, కొండ్లపూడి, నరసింహకొండ, వెంకటేశ్వరపురం, మాదరాజుగూడూరు, చెముడుగుంట, దామరమడుగు, ఇస్కాన్ సిటీ ప్రాంతాల్లో వెంచర్లు ఉన్నాయి. నగరవాసులకు అనుగుణంగా వెంచర్లు అందుబాటులో ఉన్నాయి.

– బాబు అగస్టస్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రేయ రియల్ ఎస్టేట్స్